క్లుప్తంగా

మనిషికి సంతోషం, సంతృప్తే ముఖ్యం



సదస్సులో పాల్గొన్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మనిషికి సంతోషం, సంతృప్తే ముఖ్యమని, జీతాలు, జీవితాలు ముఖ్యం కాదని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా మేరా యువభారత్ పేరిట తపన ఫౌండేషన్, నవభారత్ నిర్మాణ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమంలో అనంత శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆసక్తి ఉన్న రంగంలోనే చేరాలని ఆయన యువతకు సూచించారు. తపన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గారపాటి శీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ అనుకున్న లక్ష్యం చేరుకొనేందుకు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వరరావు, హరి రామకృష్ణంరాజు, ఆదిమూలం ఏసుబాబు, డాక్టర్ అంజలి శ్రీనివాస్, నెక్కంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- సీఆర్ఆర్ మహిళా కళాశాలలో నిర్వహించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంత శ్రీరామ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పిల్లలమర్రిన కౌశిక్, అంజలీ శ్రీనివాస్, డాక్టర్ టి.కార్తికేయ శర్మ, చలసాని విశ్వనాథ రావు, పి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

వట్లూరులో భూముల రీ సర్వే ప్రారంభం

పెదపాడు : రైతులు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని మండల సర్వేయర్ కోదండ రామ్ సూచించారు. పెదపాడు మండలం వట్లూరులో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. కోదండరామ్ ఆధ్వర్యంలో సర్వేను నిర్వహించారు. రైతులు తమ భూమి సరిహద్దులను, రికార్డులు చూపి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు రాంబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాల వ్యాన్ సీజ్

పెదపాడు : నిషేధిత కోళ్ల వ్యర్థాల వ్యాన్‌ను పెదపాడు పోలీసులు సీజ్ చేశారు. పెదపాడు మండలం నాయుడుగూడెం వైపుకు కోళ్ల వ్యర్థాలు తరలిస్తోన్న వ్యానును గ్రామ శివారు మంగళిపేట వద్ద సీజ్ చేసి వ్యర్థాలను ధ్వంసం చేశారు. వాహన డ్రైవర్, వాహన యజమాని, చేపల చెరువు యజమాని, కోళ్ల వ్యర్థాల యజమానిపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై చల్లాకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వెస్ట్రన్ మరుగుదొడ్లు

విద్యార్థులు, ఉపాధ్యాయుల హర్షం

ఏలూరు రూరల్ : ఐదేళ్ల క్రితం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల పిల్లలు ఆరుబయటే మూత్ర విసర్జన చేసేవారు. కాలకృత్యాల కోసం శివారు ప్రాంతాలకు లేదా పంటచేల గట్లువైపు పరుగులు తీసేవారు. ఉన్నత పాఠశాల బాలికలు పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది. ఇంటర్‌బెల్ కొట్టగానే ఇంటికి పరిగెత్తేవారు. కాలకృత్యాలు తీర్చుకుని మళ్లీ బడికి వచ్చేవారు. నాడు పాఠశాల పిల్లలకు కాలకృత్యాలు తీర్చుకోవడం దినదిన గండంగా ఉండేది. చదువుపై దృష్టి నిలపలేక ఆందోళనకు గురయ్యేవారు. నేడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పల్లెల్లోని మండల పరిషత్, జెడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా వెస్ట్రన్ బాత్ రూమ్‌లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా పిల్లలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ బడివైపు అడుగులు వేస్తున్నారు. చదువుపై దృష్టి నిలుపుతున్నారు. ఏళ్ల తరబడి విద్యార్థులు ఎదుర్కొన్న దుస్థితికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు – నేడు పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించడం పిల్లలకు వరంగా మారింది. గత నాలుగున్నరేళ్లలో మండల పరిషత్ అధికారులు ఏలూరు రూరల్ గ్రామాలైన శ్రీపర్రు, మాదేపల్లి, చాటపర్రు, గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక జెడ్పీ పాఠశాలలతో పాటు 15 మండల పరిషత్ పాఠశాలల్లో సుమారు రూ.నాలుగు కోట్లతో మరుగుదొడ్లు, సురక్షిత తాగునీరు ప్లాంట్స్, ప్రహరీ, అదనపు తరగతి గదులు నిర్మించారు. ఈ అభివృద్ధి పనులపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జాలిపూడి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఉపయోగిస్తున్న వెస్ట్రన్ స్టైల్ మరుగుదొడ్డి



గుడివాకలంక ఎంపీయూపీ పాఠశాలలో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు

సహకార రంగం బలోపేతానికి కృషి

ఎన్‌సీసీటీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్



ఏలూరు (ఆర్ఆర్‌పేట): సహకార రంగాన్ని బలోపేతం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎన్‌సీసీటీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించి సొసైటీ పని తీరు, వ్యాపార కార్యకలాపాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంస్థల బలోపేతానికి ఒక నూతన కేంద్రీయ సహకార విధానాన్ని రూపాదించే వీలుగా కేంద్ర మాజీ మంత్రి సురేష్ ప్రభు ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సహకార రంగంలో దేశస్థాయిలోనే పరిరక్షించాలనే ఆలోచనతో రకరకాల కొత్త పథకాలతో కేంద్ర ప్రభుత్వం ఒక డేటా బేస్‌ను ఏర్పాటు చేసిందని వివరించారు. ఇందులో 2,64,000 సహకార సంఘాలు నమోదు చేసుకున్నాయని, సహకార వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో రూ.167 కోట్లు కేటాయించిందని చెప్పారు. దేశస్థాయిలో రెండు లక్షల మల్టీపర్పస్ సొసైటీలను ఏర్పాటు చేస్తుందని, వీటి ద్వారా వివిధ సేవలందించేందుకు సహకార చట్టాలను సహకార సంఘాల బైలా మార్పులు చేసి కొత్త బైలాలను రూపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని అన్నారు. రైతులకు తక్కువ ధరకు ఎరువులను అందించేందుకు మార్గదర్శకాలను రూపొందించారని, వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు తగిన మద్దతు ధర కల్పించటానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన విధానంలో భాగంగా మూసివేసిన చెక్కర కర్మాగారాలను తిరిగి తెరిపించడం, వాటి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు రూ.10 వేల కోట్లు ఎన్‌సీసీటీ ద్వారా కేటాయించినట్టు చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే తొలిసారిగా నేషనల్ కోపరేటివ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

డిసెంబర్ 22 నుంచి అభినయ నృత్యభారతి వార్షికోత్సవాలు



అభినయ నృత్య భారతి సంస్థ వార్షికోత్సవాలు కరపత్రం విడుదల చేసిన అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన ప్రముఖ నృత్య సంస్థ అభినయ నృత్యభారతి 28వ వార్షికోత్సవ సంబరాలు లయన్స్ జిల్లా 316జి, హేలాపురి లయన్స్ క్లబ్ సర్వీస్ ట్రస్ట్, నెహ్రూ యువకేంద్రం, హిందూ యువజన సంఘం సహకారంతో వచ్చే డిసెంబర్ 22, 23, 24 తేదీల్లో నిర్వహించనున్నట్టు సంస్థ గౌరవ అధ్యక్షుడు అంబికా కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్ గోపాల్ లునాని, నాట్యాచార్య దువ్వి హేమసుందర్ తెలిపారు. ఉత్సవాల కరపత్రాన్ని సోమవారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో వారు విడుదల చేశారు. సుమారు 10 రాష్ట్రాల నుంచి వివిధ శాస్త్రీయ సాంప్రదాయ నృత్యరీతులకు చెందిన 20 మంది యువ నృత్య కళాకారులను ఆహ్వానించి ప్రదర్శనలు ఏర్పాటుచేసి, వారిని నృత్య కౌముది–2023 అవార్డులతో సత్కరించనున్నట్టు తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని సేవా తపస్వి, నృత్య రంగంలో కృషి చేస్తున్న వారికి నృత్య తపస్వి అవార్డులతో సత్కరిస్తామని వివరించారు. జాతీయ స్థాయిలో కూచిపూడి బృంద నృత్య పోటీలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాలు విజయవంతానికి ప్రముఖ వైద్యుడు యార్లగడ్డ జగన్మోహనరావు గౌరవ అధ్యక్షుడిగా, జిల్లా లయన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అధ్యక్షుడిగా, వివిధ రంగాలకు చెందిన సుమారు 100 మంది కళాభిమానులు, దాతలతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కళారత్న కేవీ సత్యనారాయణ, యర్రా సోమలింగేశ్వరరావు, వేణుగోపాల్ లునాని, కానాల రమేష్, కేబీ రావు, ఇరదల ముద్దుకృష్ణ, పిలగల కొండలరావు, వీవీ హనుమంతరావు, ఆర్ఎస్ఆర్ నాగేశ్వరరావు, బొప్పన రాజా, ఎ.రంగ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సామాజిక సాధికారత

ఏలూరు నగర మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తయ్యాయని, నాడు టీడీపీ చీకటి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు నాడు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏలూరు శనివారపుపేట సారథి కళ్యాణ మండపంలో ఏలూరు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలు, గృహసారథులు, జేసీఎస్ ప్రతినిధులతో సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న పథకాలు అర్హులకు చేరేలా పార్టీ నేతలు, గృహసారథులు శ్రద్ధ వహించాలని కోరారు. సామాజిక సాధికారతలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కార్పొరేటర్లు ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్ నూర్జహాన్ చిత్రంలో డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు

నేడు ఏలూరుకు సీపీఎం బస్సు యాత్ర

ఏలూరు (టూటౌన్): సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల 7న ఏలూరుకు రానున్నట్టు సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ తెలిపారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం కార్యాలయంలో నగర కమిటీ సమావేశం బి.సోమయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కిషోర్ మాట్లాడుతూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో బస్సు యాత్ర మంగళవారం సాయంత్రం ఏలూరు వస్తుందని, సాయంత్రం నాలుగు గంటలకు కండ్రిగగూడెం పంచాయతీ ఆఫీస్ నుంచి తంగెళ్లమూడి వంతెన, ఆదివారపుపేట, గన్‌బజార్, పవరుపేట రైల్వే స్టేషన్ మీదుగా ఆర్ఆర్‌పేట పార్కు వరకు ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం అక్కడ బహిరంగ సభ ఉంటుందని వివరించారు. సమావేశంలో పార్టీ నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాధరావు, కె.రామాంజనేయులు, వీవీవీఎస్ ప్రసాద్, జి.రవికిషోర్, వైఎస్ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ క్లిక్ ఎఫ్ఐఆర్ కాపీల దహనం



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ పోరాటానికి వ్యతిరేకంగా న్యూస్ క్లిక్ ఎఫ్ఐఆర్‌లో తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, మోదీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ, ఏపీ రైతుసంఘాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో న్యూస్ క్లిప్ ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సోమయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు మాట్లాడారు. న్యూస్ క్లిక్ ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన జర్నలిస్టులు ప్రబీర్ పుర్కాకాయస్థ, అమిత్ చక్రవర్తులను విడుదల చేయాలని కోరారు. ఢిల్లీ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. వెయ్యి రోజులుగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు చేస్తున్న పోరాటానికి జేజేలు పలికారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ, కాంగ్రెస్ కిసాన్ సెల్, ఏఐటీయూసీ, బీకేఎంయూ, ఇఫ్టూ నాయకులు బి.జగన్నాధం, వి.సాయిబాబా, పి.కిషోర్, మావూరి శ్రీనివాస్, ఎ.శ్యామల రాణి, పుప్పాల కన్నబాబు, కడుపు కన్నయ్య, ఎ.అప్పలరాజు, పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్, బి.యేసురత్నం, ఎం.అప్పారావు, కాశిపు రాము, ఎం.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో సత్తాచాటిన నర్సింగ్ విద్యార్థి

పెదవేగి : యూనివర్సిటీ స్థాయి కబడ్డీ పోటీలకు దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థి కె.లక్ష్మీనరసింహ ఎంపికై నట్టు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి.జాకబ్ తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరి ఇ.త్రిమూర్తి నేతృత్వంలో రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలో ఈ నెల రెండో తేదీన నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీనరసింహ ఎంపికయ్యాడని పేర్కొన్నారు. ఈ క్రీడలు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు కాకినాడ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల్లో నిర్వహిస్తారని తెలిపారు. లక్ష్మీనరసింహను ప్రిన్సిపాల్ జి.దేవి, కె.అశోక్, విద్యార్థులు సిబ్బంది అభినందనలు తెలిపారని వివరించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఉంగుటూరు: క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని కైకరం హెచ్ఎం జి.ప్రసాదరావు అన్నారు. ఈనెల 14 బాలల దినోత్సవం సందర్భంగా కైకరం హైస్కూల్లో విద్యార్థులకు గన్నీ బ్యాగు, 2కె రన్, లెమన్ స్పూన్, ఫ్రాగ్‌జంప్, బుక్‌పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 14న బహుమతుల ప్రదానం చేస్తామని హెచ్ఎం తెలిపారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	35
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	34
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	30

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	14
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	22
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	20
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	27

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	34	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	18	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	22	చామదుంపలు	38
వంకాయలు (తెలుపు)	40	ములక్కాడలు	10-12
బెండకాయలు	20	కంద	50
పచ్చిమిర్చి	40	బీట్‌రూట్	40
కాకర కాయలు	20 - 24	కీరా దోస	40
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	84
క్యాబేజీ	20	అల్లం	130
క్యారెట్	40 - 48	కొత్తిమీర (కట్ట)	25
దొండకాయలు	16	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	50-60	తోటకూర	12
గోరుచిక్కుడు	30	గోంగూర	07
దోసకాయలు	20	పుదీనా	05
అనబకాయ (1)	15- 20	క్యాప్సికమ్	--
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	30
		నిమ్మకాయలు (డజను)	--

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



వేగివాడలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన వేగివాడ పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి న తర్వాత ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్లారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సీఎం జగన్ అమలు చేస్తోన్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. అర్హత ఉండి పథకాలు అందని వారుంటే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని సూచించారు. తొలుత గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేగివాడ ఎంపీటీసీ నివాసం నుంచి జగనన్న కాలనీ వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, ముండూరు సొసైటీ చైర్ పర్సన్ చెరుకూరి ప్రసాదరావు, ఎంపీటీసీ కొనకళ్ల లక్ష్మీశ్రీనివాస్, పాకలపాటి ఫిలిప్, నిట్టా వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీను, గోగు ప్రసాద్, కొలుసు వెంకటేశ్వరరావు, దాసరి చిట్టియ్య, గోరింకల శ్రీనివాసరావు, తమ్మిట ప్రసాదరావు, తాకంకి పెద్దిరాజు, పాల కొండయ్య, చిన తిరుపతి దేవస్థాన కమిటీ మెంబర్ ముస్సె శ్రీను, పంది జగన్, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి.రాజ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి చకచకా



సీతంపేటలో నిర్మించిన నాలుగున్నర కిలో మీటర్ల రోడ్డు

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలని నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం సత్ఫలితాలిస్తోంది. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సీతంపేట గ్రామంలో ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యంలేక హైవే నుంచి కొమిరేపల్లికి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కిలోమీటరున్నర రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి రూ.83 లక్షలు మంజూరు చేయించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానితో ఇటీవల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయించారు. శ్రీరామవరం నుంచి సీతంపేట రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సీతంపేట రోడ్డు మీదుగా వెళ్లే రెండు గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు గమనించిన ఎమ్మెల్యే రూ.కోటి 47 లక్షలతో నాలుగున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మించారు. సీతంపేట దళితుల వీధిలో రూ.5.50 లక్షలతో సురక్షితమైన తాగునీరందించేందుకు ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేయించారు.